విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 13, నవంబరు -2024 4 పేజీలు

రాష్ట్ర బడ్జెట్ తీవ్రనిరాశను మిగిల్చింది -ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ గురించి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది.రైతుల పెట్టుబడి సాయం హామీపై కేంద్రం ఇచ్చే రూ.6వేలతో కలిపి ఇస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వంమెలిక పెట్టింద న్నారు.52 లక్షల మంది రైతులకు పెట్టు బడి సాయం 10వేల కోట్లకు పైగా అవసరం కాగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 4,500 కోట్లు మాత్రమే కేటాయించి రైతులకు షాకిచ్చిందన్నారు. బడ్జెట్‌లో నిరుద్యోగులకు సంబంధించి రూ.3వేల నిరుద్యోగ భృతిపై అసలు ప్రస్తావన లేదన్నారు. మహిళలకు మహాశక్తి పథకం గురించి బడ్జెట్ లో ఊసేలేదన్నారు.19 నుంచి 59 ఏళ్ల మహిళలకు మహా శక్తి ద్వారా నెలకు రూ.1500 , సంవత్సరానికి రూ.18000 సాయం చేస్తామని ఎన్నికల్లో హామీనీటి మూటగా మారిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు హామీగురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేక పోవడం మహిళలను మోసం చేయడమేననివ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టినమొట్ట మొదటి బడ్జెట్ ఏ ఒక్కరికీ న్యాయంచేయలేదన్నారు.

భూ సర్వే సమస్యలు పరిష్కరించడానికి చర్యలు

అధికారులను ఆదేశించిన నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో భూ సర్వే సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు, భూ సేకరణ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్, గ్రామీణనీటి సరఫరాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువ శాతం రేషన్ ,ఆధార్ ,పెన్షన్లు కోసం అర్జీలు వస్తున్నాయన్నారు.గ్రామ స్థాయిలో అధికార బృందాలను ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో చుక్కల భూములకు సంబంధించి రీ వేరఫి కేషన్ పూర్తి చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం భూ సేకరణ చేసిన రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని అధికారులను ఆయన ఆదే శించారు. జిల్లాలోఆర్మీ, మాజీ సైనికులకు ప్రభుత్వ నిబంధనల మేరకు భూములను కేటాయించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. కలెక్టరేట్లో భూముల కోసం పెండింగ్ ఉన్న అర్జీలను వారం రోజుల్లోగా పరిష్కరించడానికి చర్యలు తీసు కోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. గృహనిర్మా ణాల స్టేజి కనేవర్షన్స్ నువెంటనే పూర్తి చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో పూర్తి అయిన గృహ నిర్మాణాలకు బిల్లులు నమోదు చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద గ్రామాల్లో మొక్కలు నాటాల న్నారు.పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనులు జనవరి నాటికి పూర్తి చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కె.కార్తికే, జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ్ భాస్కర్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగా భవాని,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సుధాకరయ్యకు శ్రీనివాస రామానుజన్ అవార్డు

పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు అభినందనలు

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండలం అన్నగారి పాలెం పంచాయతీ నడింపల్లి వాసి డాక్టర్ సుధాకరయ్య కు ఇటీవల తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్ భూపతి నాయుడు చేతుల మీదగా శ్రీ శ్రీనివాస రామానుజన్ అవార్డు అందుకున్న సందర్భంగా నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెను బాపల వెంకటేశ్వర్లు మంగళవారం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పెనుబాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా గ్రామం నడింపల్లి లో పుట్టి పెద్ద స్థాయికి ఎదిగిన డాక్టర్ సుధాకరయ్యకు శ్రీనివాస రామానుజన్ అవార్డు తీసుకోవడం మాకెంతో గర్వకారణంగా ఉందని అన్నారు. మా గ్రామంలో పుట్టి ఎంతో ఎత్తుకు ఎదిగి నడింపల్లి గ్రామానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారని కొనియాడారు. అంతటి గొప్ప వ్యక్తి మా గ్రామ వాసి కావటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఎంతో కష్టపడి ఈరోజు ఈ స్థాయిలో ఉండటం ఆయనకే సాధ్యమైందన్నారు. ప్రతి విద్యార్థి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అభిలషించారు..

మెట్ట ప్రాంత జీవనాడి వెలుగొండ ప్రాజెక్ట్

విశాలాంధ్ర-ఉదయగిరి : ప్రకాశం కడప నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంత వాసుల జీవనాడి వెలుగొండ ప్రాజెక్ట్ అని వెలిగొండ సాధన సమితి నాయకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొ న్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టు ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పి బడ్జెట్లో ప్రాజెక్టు కోసం రూ 394 కోట్లు కేటాయించడం శోచనీ అన్నారు ఈ ప్రాంత మంత్రులు ఎమ్మెల్యేలు పార్లమెంట్ సభ్యులు ప్రతిపక్ష నాయకులు ప్రాజెక్టును పూర్తిచేసేందుకు కృషి చేసి ప్రజలను ఆదుకోవాలని అన్నారు మూడు దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందాలన్న రైతులకు సాగునీరు అందించాలన్న ఏకైక మార్గం వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడమే అన్నారు ఈ ప్రాంత వాసులకు సరైన తాగునీరు లేకపోవడంతో కిడ్నీ క్యాన్సర్ క్లోరోసిస్ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రాజెక్టును పూర్తి చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉందని అన్నారు రాష్ట్రంలో బ్రిటిష్ వారి హయంలో నిర్మించిన ప్రాజెక్టులు తప్ప గత ఇప్పటి ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు ఈ ప్రాంత వాసులు సరైన ఆదాయం లేక పని లేక వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నాను అన్నారు సహజంగా ప్రకృతి సిద్ధంగా అతి తక్కువ ఖర్చుతో నిర్మాణం అయ్యే వెలుగొండ ప్రాజెక్టు వలన ప్రజలకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు ఒక యూనిట్ కరెంట్ ఖర్చు లేకుండా ఒక పంపు హౌస్ లేకుండా మెయిన్టైనెన్స్ లేకుండా భవిష్యత్తులో లక్షల సంవత్సరాల పాటు ప్రకాశం నెల్లూరు కడప జిల్లాలోని వెనుకబడిన మెట ప్రాంతాలకు తాగు సాగునీరు అందించే ప్రాజెక్టుపై ప్రభుత్వం అశ్రద్ధ చూపడం మంచిది కాదన్నారు.

కొత్తసత్రంలో పిడుగు పడి 11 గొర్రెలు మృతి

3 గొర్రెల పరిస్థితి విషమం!.

రెండు లక్షల రూపాయలు పైనే నష్టం

బోరున విలపించిన గొర్రెల యజమాని

విశాలాంధ్ర- కావలి రూరల్:రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలకు పిడుగు పడి 11 గొర్రెలు మృతి చెందిన ఘటన కావలి మండలం కొత్త సత్రం గ్రామంలోని రెడ్డిపాలెంలో మంగళవారం ఉదయం 10:30 సమ యంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివ రాలు మేరకు కావలి మండలం కొత్త సత్రం గ్రామంలోని రెడ్డి పాలెంలో నక్క రామచంద్రయ్య నివాసం ఉంటున్నారు. ఆయనకు చెందిన గొర్రెల దొడ్డిలో మంగళ వారం ఉదయం 10:30 గంటల సమ యంలో పిడుగు పడింది. ఒక్కసారిగా పిడుగు పడటంతో 11 గొర్రెలు మృతి చెం దాయి. మూడు గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. ఆ సమయంలో గొర్రెల దొడ్డిలో ఉన్న ఆయన కుమారుడు నక్క శ్రీకాంత్ పిడుగుపాటుకు గురై స్పృహ తప్పి కళ్ళు తిరిగి కిందపడిపోయాడు. పెద్ద శబ్దం రావడంతో ఇంటిలో ఉన్న రామచంద్రయ్య బయటికి వచ్చి చూడగా 11 గొర్రెలు మృతి చెంది ఉన్నాయి. స్పృహతప్పి పడిపోయిన కుమా రున్ని వైద్యుని దగ్గరికి తీసుకెళ్లారు. కొంతసేపటికి నక్క శ్రీకాంత్ స్పృహలోకి రావడంతో ఆ కుటుంబం ఊపిరి పీల్చుకున్నారు. గొర్రెలు చనిపోవడంతో కుటుంబం లబో దిబోమంటున్నారు. రెండు లక్షలకు పైనే ఆస్తి నష్టం జరిగిందని బాధిత కుటుంబం కన్నీటిపర్వతం అయ్యారు. పశువైద్యులు ఘటన స్థలానికి వచ్చి మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. పిడుగు పడి చనిపోయిన గొర్రెలు రెండు లక్షల పైనే నష్టపోయేమని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి జరిగిన నష్టానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబం వేడుకుంటున్నారు.

17న శృంగేరి పీఠాధిపతి కొండబిట్రగుంటకు రాక

విశాలాంధ్ర -కావలి :దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన కర్ణాటక రాష్ట్రం శృంగేరిలోని శ్రీ శారదాపీఠం యొక్క పీఠాధిపతి విధుశేఖర భారతి సన్నిధానం ఈనెల 17వ తేదీ సాయంత్రం 4 గంటలకు కావలి నియోజకవర్గంలోని కొండ బిట్రగుంట లో వెలసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేస్తున్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సహకారంతో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో చేపట్టే ఆలయ ప్రాకారం (ప్రహరీ గోడ), గాలి గోపురంలకు విధుశేఖర భారతి సన్నిధానం శంకుస్థాపన చేస్తారు.కావలి నియోజక వర్గంలోని భక్తజన కోటి ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా బాల సుబ్రమనియన్

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు ముత్తుకూరు మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ బాల సుబ్రమనియన్ ఎంపికయ్యారు. మంగళవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారని కళాశాల వర్గాలు తెలిపాయి. 2024 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుండి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా ముత్తుకూరు మత్స్య కళాశాల అసోసియేషన్ డీన్ బాల సుబ్రమనియన్ ఎంపికైనారు. ఫిషరీస్ విభాగం నుండి ఈ అవార్డును ఆయన ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. నూతనంగా ఏర్పాటు అయిన ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రథమ ఉపాధ్యాయులుగా బాలసుబ్ర మనియన్ మనీయన్ ఎంపికైనరని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ అధికారులు ప్రొఫెసర్ బాల సుబ్ర మనియన్ ను అభినందించారు. అలాగే మత్స్య కళాశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

మౌలిక వసతులతో గ్రామాల అభివృద్ధి ఎంపీడీవో

విశాలాంధ్ర-ఉదయగిరి :మండలంలోని గ్రామాలలో మౌలిక వసతుల తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో జీపీడీపీ శిక్షణ కార్యక్రమం జరిగింది ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పరిపాలన విధానం, నిధుల వినియోగం వంటి అంశాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం జడ్పిటిసి మోడీ రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలోని పంచాయతీలోని ప్రతి గ్రామం లో అభివృద్ధి చేయవలసిన పనులను గుర్తించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అందుకు అన్ని శాఖల అధికారులు గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించేందుకు గుర్తించిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంచాయతీ ఎంపీటీసీలు కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో న్యూస్ లెటర్ ప్రారంభం

విశాలాంధ్ర-బిట్రగుంట:బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సాయంత్రం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈ ఈ ఈ)డిపార్ట్మెంట్ "ఈ ఈ-ఎక్స్పీరియా" పేరుతో న్యూస్ లెటర్ ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఈన్యూస్ లెటర్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కు సంబంధించి అన్ని వివరాలు అంటే సెమిస్టర్ వైజ్ డిపార్ట్మెంట్లో జరుగుతున్న అన్ని కార్యక్రమాలు, అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ప్లేస్ మెంట్ సెల్ కండక్ట్ చేసినటువంటి వివరాలు, సెమినార్స్, వర్క్ షాప్స్ తదితర వివరాలు ఈ న్యూస్ లెటర్ నందు పొందుపరచడం అలాగే పిల్లలకు అందజేయడం యూనివర్సిటీ వారికి తెలియజేయుటకు ఎంతో గాను దోహదపడుతుందని తెలిపారు. ఈ న్యూస్ లెటర్ ను కళాశాల ఏవో ఆర్ వి రమణారెడ్డి, ఈఈఈ హెచ్ ఓ డి పి.వి.రామ్ కుమార్ మరియు అన్ని విభాగాల అధిపతులు కలిసి ఓపెన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నందు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితేనే అధికారులు స్పందిస్తారేమో....?

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండలంలోని భోగ్యం వారి పల్లి (తిమ్మారెడ్డిపల్లి)వద్ద జాతీయ రహదారి పై ఉన్న బ్రిడ్జి శిధిలావస్థకు చేరి వాహనదారులను భయకంపితులను చేస్తుంది. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే బ్రిడ్జికి మరమ్మతులు కూడా చేసే నాథుడు కూడా లేదని స్థానికులు అంటున్నారు. టోల్ వసూలు మీద ఉన్న శ్రద్ధ రోడ్డు మరమ్మత్తుల మీద లేదని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

ముత్తుకూరులో 10.4 ఢిల్లీ మీటర్లు వర్షం

విశాలాంధ్ర-ముత్తుకూరు :బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ద్రోని కారణంగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల్లో భాగంగా ముత్తుకూరు మండలంలో కూడా మంగళవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 10.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు మండల అధికారులు తెలిపారు. గత అర్ధరాత్రి నుంచి 60.2 %ఎఎ% మంగళవారం ఉదయం 8 వరకు పడిందని, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 4.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయిందని, మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 5.8 మిల్లీమీటర్ల వర్షపాతం పడిందని తాసిల్దార్ కార్యాలయ వర్గాలు తెలిపారు.

వర్షప్రభావ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు సిద్ధం- కమిషనర్ సూర్యతేజ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న వర్షాలకు వరద ప్రభావానికి లోనయ్యే వివిధ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలను చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. మాగుంట లే అవుట్ అండర్ బ్రిడ్జ్,రామలింగాపురం,బాక్స్ బ్రిడ్జి పంప్ హౌస్ తదితర ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపు నీటి ప్రవాహం జనావాసాల్లో ఆగిపోకుండా ఎప్పటికప్పుడు డ్రైను కాలువల్లో పూడికతీత పనులను చేపట్టాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రధాన మార్గాలు, అండర్ గ్రౌండ్ బ్రిడ్జిల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు వర్షపు నీరు తోడివేయాలని కమిషనర్ ఆదేశించారు. భారీ వర్షాల ప్రభావానికి గురయ్యే అన్ని డివిజనుల్లో ప్రజాజీవనానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఈ.లు శేషగిరిరావు ,రాహంతూ జాని, డి.ఈ.ఈ.ప్రసాద్, అమెనీటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డిడివో ప్రభుదాస్‌కు గాయాలు

విశాలాంధ్ర-వరికుంటపాడు :మండలంలోని విరువూరు ఇంచార్జ్ డిడివోగా విధులు నిర్వహిస్తున్న ప్రభుదాస్ విధి నిర్వహణలో భాగంగా బైక్ పై కొండాయపాలెం వెళుతుండగా దారి మధ్యలో కోటవర్ధిపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బైక్ అదుపుతప్పి కిందపడి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 కి సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది పామూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. వరికుంటపాడు సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్ ప్రభు దాస్ కు ఫోన్ చేసి యాక్సిడెంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గోనుపల్లి పాఠశాల ఉపాధ్యాయులు పరంధామయ్యను సన్మానించిన డిప్యూటీ ఈవో

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని గోనుపల్లి ఉన్నత పాఠశాలను నెల్లూరు డివిజన్ విద్యాశాఖాధి కారిని ప్రసన్న లక్ష్మి సోమవా రం రాపూరు మండలం గోనుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆక స్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె పాఠశాల ల్లోని ఉన్నత పాఠశాల విభాగం విద్యార్థు లను భౌతిక శాస్త్రం, ఇంగ్లీష్, గణిత విషయాంశాల లో ప్రతిభ ను గుర్తిం చుట కొరకు ప్రశ్నలు వేసి జవాబు లు రాబట్టడం జరిగింది. 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లాఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాఠశాల సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్ కుదిగుంట పరంధామయ్యని దుశ్శా లు వతో సత్కరించడం జరి గిందిఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్, భాగ్య లక్ష్మి, కె. వెంకటేశ్వర్లు, సుధాకర్ , కవిత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనారికి టీబడ్జెట్లో 151కోట్లు కేటాయించడం పట్ల హర్షం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కూటమి ప్రభుత్వం లో క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కి నిన్నటి బడ్జెట్ లో 151 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయం.మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి క్రైస్తవ సమాజం పక్షమున టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు కృతజ్ఞతలు. ముఖ్యంగా సంఘ కాపరులకు గౌరవ వేతనం నిమ్మితం 29.49 కోట్లు కేటాయించడం రాష్ట్ర లోని పాస్టర్స్ అందరు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృత జ్ఞతలు.గతం నెల్లూరు టీడీపీ నాయకుల ద్వారా బర్రియల్ గ్రౌండ్, కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయింపు, బాప్తిసం ఘాట్ ప్రతి పాదన చర్చి నిర్మాణల కోసం నిధులు కేటాయించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు టీడీపీ ప్రభుత్వం లో జరిగాయి. మరిన్ని సంక్షేమ పథకాలు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా తెచ్చుకుందాం. మనసమాజానికి మరింత సహాయపడదామని సురేంద్ర బాబు అన్నారు.

రైతులకు సమగ్ర ఎరువుల యాజమాన్య పై శిక్షణ- సోమ సుందరం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డలం లోని గండూరపల్లి గ్రామంలో రైతులకు జిల్లా వనరుల కేంద్రము నెల్లూరు వారు సమగ్ర ఎరువుల యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులు పంటలు లేని సమయంలో తప్ప నిసరిగా భూసార పరీక్షలు చేయిం చుకోవాలని. భూసార పరీక్ష ఫలి తాల ఆధారంగా ఎరువులు వాడు కుంటే అధిక దిగుబడులు సాధించి ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలియ జేశారు. సేంద్రియ ఎరువులు వాడ నందున పొలంలోని నేల జీవం కో ల్పోయి క్రమేణా పంట ఉత్పాదక శక్తి క్షీణిస్తుందని, క్రమేపీ రసాయనిక ఎరువుల మోతాదు పెంచవలసి వస్తుందని. కాలక్రమేణా, సూక్ష్మపో షకాల లోపాలు అధికమవుతాయని దీనితో దిగుబడి తగ్గి ఖర్చు అధిక మవుతుందని నెల్లూరులోని జీవ నియంత్రణ ప్రయోగశాలలో మరి యు ప్రాంతీయ వ్యవసాయ పరిశో ధనా స్థానం, తిరుపతిలో లభించే జీవనఎరువులు వాడుకొని రసాయ న ఎరువుల మోతాదు 25 శాతం వరకు తగ్గించుకోవాలని వివరిం చారు. సమగ్ర పోషక యాజమాన్యం లో భాగంగా సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యతను వివరిస్తూ రసాయ న ఎరువుల వాడకం వల్ల జరిగే అనర్థాలను తెలియజేశారు. అధిక మోతాదులో రసాయన ఎరువుల ను కుమ్మరించటం వల్ల భూభౌతిక స్థితి దెబ్బతిని నేల సారం క్షీణిస్తుం దని. భూమిలో రసాయన ఎరువులు ముఖ్యంగా భాస్వరం నిల్వలు పెరిగి పోయి మొక్కల్లో సూక్ష్మ పోషక లోపాలు కనిపిస్తున్నాయనిచెప్పారు. కాంప్లెక్స్ ఎరువుల్లోని భాస్వరం మొక్కలకు 20 శాతం అందితే మిగి లిన 80 శాతం భూమిలో పేరుకు పోతుందని. ఈ భాస్వరం నిల్వల ను ఇలాగే వదిలేస్తే పంటల మనుగ డ ప్రశ్నార్ధకంగా మారే అవకాశం ఉందని. ఈ నిల్వలను జీవన ఎరు వుల ద్వారా కరిగించి పైర్లకు అందే లా చేయవచ్చని. ఈ నిల్వలను పంటలకు ఉపయోగించుకోగలిగితే రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గడం తోపాటు నేల మళ్లీ అధిక భాస్వరం లేకుండా ఆరోగ్యవంతంగా మారు తుందని. నేలలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించేందుకు జీవన ఎరువులు ఉపయోగడపడతాయ ని. ఈ జీవన ఎరువుల్లో పీఎస్‌బీ అనే సూక్ష్మజీవులు ఉంటాయని. ఈ జీవన ఎరువులను వాడడంతో భూమిలోని భాస్వరం కరిగి పంటల కు అందుతుందని. దీంతో జీవన ఎరువులు వాడడం ద్వారా 10 నుం చి 25 శాతం కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చని. ఆ మేరకు రైతుకు పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయని. ఎకరానికి 500 మిల్లీ లీటర్ల ద్రవరూప జీవన ఎరువును (పీఎస్‌బీ) 50 నుంచి 100 కిలోల మట్టిలేక ఇసుకలో కలిపి ఆ మిశ్రమాన్ని ఆఖరు దుక్కిలో వెదజల్లాల్సి ఉంటుందని. జీవన ఎరువుల వినియోగం ద్వారా కాంప్లెక్స్ వినియోగం తగ్గించి పెట్టుబడు లు ఆదా చేసుకోని దిగుబడులు 10 నుంచి 20 శాతం వరకు పెరిగే అవ కాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమం నకు వ్యవసాయ అధికారి యు. గీతా కుమారి, రాపూరు మండల వ్యవసాయ అధికారి పి.సోమసుందర్,ఏఈఓ ఎస్. శ్రీకాంత్, వివిఎం అనిత గ్రామరైతులు పాల్గొన్నారు.

అర్బన్ ఫీల్డ్ విజిట్‌లో ట్రైని ఐఏఎస్‌లు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :అర్బన్ ఫీల్డ్ విజిట్ రెండు రోజుల శిక్షణా తరగతులలో భాగంగా శిక్షణ ఐ.ఏ.యస్.లు నగరంలోని పలు ప్రాంతాలలోని పారిశుధ్య నిర్వహణ, భక్తవత్సలనగర్‌లో మున్సిపల్ హైస్కూల్ విద్యాబోధన విధానాన్ని టీచర్ల ద్వారా తెలుసు కొన్నారు. అనంతరం జాకీర్ హుస్సేన్‌లోని మురికివాడలో నివసించే ప్రజల జీవన విధా నాన్ని, స్వచ్ఛ భారత్ మిషన్ గురించి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ వారికి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టి.పి.ఆర్.ఓ.బాలకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం..పరమానందం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరం లోని చిన్నబజార్ వాస్తవ్యులు వరదా ఆళ్వార్ (80) పరమపదించారు.నేత్రదాత కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఐటెక్నీషియన్ వేణుగోపాల్ మంగ ళవారం నేత్రదాత నేత్రాలను సేకరించారు.ఈ కార్యక్రమములో నేత్రదాన మోటివేటర్ బయ్యా ప్రసాద్ నేత్రదాత కుటుంబసభ్యులు వరదా హరికృష్ణ ,దోర్నాదుల శేషు పాల్గొనారు.

చాగంటి నియామకంపై విడవలూరు అర్చక బృందం హర్షం

విశాలాంధ్ర-విడవలూరు: ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారు విద్యార్థుల్లో నైతిక విలువలో గా కోటమే ప్రభుత్వం నియమించడంపై రాష్ట్ర అర్చక పురోహిత విభాగం కార్యదర్శి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస శర్మ విడవలూరు మండలం యువజన విభాగం కన్వీనర్ శ్రీకాంత శర్మ మంగళవారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు వారు ధన్యవాదాలు తెలిపారు.

విడవలూరులో 14 నుండి 20 వరకు గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-విడవలూరు : మండల కేంద్రమైన విడవలూరు లోని గ్రంథాలయంలో 14 నుండి 20 తేది వరకు గ్రంధాలయ వారోత్సవాలు జరుగుతాయని గ్రంథాలయ శాఖ అధికారి టి నిరూప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన వ్యాసరచన క్విజ్ తదితర కార్యక్రమాలు జరుగుతాయని కావున ప్రభుత్వ స్కూల్ పిల్లలు యాజమాన్యం గ్రామస్తులు పిల్లలను విద్యార్థులు ఈ గ్రంథాల వారోత్సవాల్లో పాల్గొనాలని ఆమె కోరారు.

విడవలూరు మండల సర్వసభ్య సమావేశం వాయిదా

విశాలాంధ్ర-విడవలూరు : మండలం సర్వసభ్య సమావేశం కొన్ని అనువార కారణాల వలన వాయిదా వేసినట్లు ఎంపీడీవో నగేష్ కుమార్ తెలిపారు సోమవారం ఏడతెరిపిలేని వర్షం కొరవడంతో మండలంలోని ప్రజాప్రతినిధులు రాకపోవడంతో పోరంలేక వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున ఎమ్మెల్యే తో చర్చించి తదుపరి తేదీని ఖరారు చేస్తామని తెలిపారు

మాధవరావును పరామర్శించిన సంఘ నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు స్కందపురి విలేకరుల సంక్షేమ సంఘం కోశాధికారి కాకుమాను మాధవరావును స్కందపురి విలేకరుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఉప్పుటూరి మాధవ రావు, గుర్రం ఆదినారాయణ, గౌరవ అధ్యక్షులు కంచర్ల మల్లికార్జున, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు బీమన ప్రసాదరావు, సుదర్శి నాగే శ్వరరావు, కంచర్ల మాల్యాద్రి మంగళవారం కందుకూరు పట్టణంలోని సింహాద్రి నగర్ లో గల మాధవరావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. వీటివల్ల రహదారి ప్రమాదంలో కాలికి గాయమై వైద్యశాలలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన నేపథ్యంలో విలేకరులు వెళ్లి ఆయన పరామ ర్శించి ఆయన వైద్య చికిత్స తదితర అంశాల గురించి ప్రస్తావించారు.

రాపూరు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా ధనలక్ష్మి

విశాలాంధ్ర-రాపూరు: గిలకపాడు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ధనలక్ష్మిని రాపూరు మండల ప్రజా పరిషత్ అధికారి భవాని ఆదేశాల మేరకు రాపూరు మేజర్ పంచాయతీ రాపూరు పట్టణ బిట్ -1 సచి వాలయ ఇన్చార్జి కార్యదర్శిగా అదనపు బాద్యతను మంగళవారం బాధ్యతలను చేపట్టారు.

2000 సభ్యత్వ నమోదులు అభినందనీయం

విశాలాంధ్ర-నెల్లూరు:ఇందుకూరు పేట మండలం మైపాడు గ్రామంలో అత్యంత వేగంగా దాదాపు 2 వేల టిడిపి సభ్యత్వాలు పూర్తి చేయడం అభినందనీయమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. మైపాడులో టిడిపి కార్యకర్తలు దాదాపు 2 వేల సభ్యత్వాలు పూర్తి చేయడంపై నెల్లూరులోని విపిఆర్ నివాసంలో కార్యకర్తలను వేమిరెడ్డిదంపతులుప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ఉన్న ఓటర్లలో 40 శాతం సభ్యత్వాలు పూర్తి చేయడం శుభ పరిణాన్నారు. అందరి సహకారంతోఇన్నిసభ్యత్వాలు పూర్తి చేయగలిగారని అన్నారు.

ఆనకట్ట సుందరీకరణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక ఆనకట్ట సుందరీకరణ పనులను జల వనరుల శాఖ ఈ ఈ ఆర్ వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. మొదటిగా ఆనకట్ట లో జరుగుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు అనంతరం ఆయన మాట్లాడుతూ ట్యాంకు బండిపై జరుగుతున్న పనులను నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఆరు నెలలు పూర్తి చేయాలని గుత్తేదారునికి సూచించారు. పట్టణంలోని మురికి నీరు ఆనకట్టలు కలవకుండా ప్రత్యేకంగా వంతెనని ఏర్పాటు చేశామని తెలిపారు ఆ పనులను ప్రారంభించాలన్నారు వాకింగ్ ట్రాక్ టైల్స్ విద్యుత్ దీపాలు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ డి ఈ చంద్రమౌళి ఏఈ లు సురేష్ వేణు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం :అలహరి సుధాకర్

విశాలాంధ్ర- కావలి: 2022 ఫిబ్రవరి 20న నరసాపురం వేదికగా జరిగిన మత్స్యకార సభ్యున్నతి సభ సాక్షిగా, నాటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మత్స్యకారుల జీవన ఉపాధి దెబ్బతీసే జీవో 217 రద్దు చేయాలంటూ, వారికి సబ్సిడీకి డీజిల్ అందించేలా, వారికి జీవన భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటామని జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పడం జరిగిందని కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అలహరి సుధాకర్ అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అనేక సార్లు ఈ అంశంపై హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు శాసనసభ వేదికగా జీవోను ఉపసంహరించుకుంటూ, రాష్ట్రవ్యాప్తంగా 23 వేల మత్స్యకార బోట్లకు సబ్సిడీలో డీజిల్ అందించేలా ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ లో ప్రవేశపెట్టి ఇచ్చిన మాట కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని అలకరి సుధాకర్ తెలిపారు.

చల్లాయానాదులను అదుకోండి..జనసేన వీరమహిళ కస్తూరి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని సాయి బాబా,రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ దేవాలయ సమీపంలో నిరు పెదలైన చల్లా యానాదులను మానవాత దృష్టితో అదంకోవాలని రాపూరు మండల జన సేన వీర మహిళాధ్యక్షురాలు కొండాపురం కస్తూరి తెలియజేశారు. వర్షాలు కా రణంగా మంగళవారం కస్తూరి అన్నం ప్యాకెట్లను వారికి అందజె సారు.కూటమి పార్టీతరుపున,వర్షా కాలం కావడంతో చల్లా యానాదుల ను అదుకోవాలని కస్తూరి విజ్ఞప్తి చేశారు.

రైతులు సకాలంలో పంటల బీమా నమోదు చేయించుకోవాలి

వ్యవసాయ అధికారి ఏ మంత్. భరత్ కుమార్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం :మండలంలో మంగళవారం అమ్మపాలెం.రామచంద్రపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో సాగు చేసిన వరి, మినుము.శనగ.పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద పి పి ఎం.ఎఫ్.బి. వై.రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం నగదు చెల్లించి సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాల్సినదిగా తెలిపారు పంటల వారీగా ఇన్సూరెన్స్ వివరములు వరి ఎకరాకు రూ.168, మినుము ఎకరాకు రూ.38, శనగ ఎకరాకు రూ.56, రూ. పెసర 36, వేరుశనగ రూ.60 చెల్లించాలని వివరించారు మీ గ్రామ పరిధిలోని రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ,ఉద్యానవన సహాయకులు సంప్రదించి పై తెలిపిన పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని కోరారు.అనంతరం వరి, మినుము పంటలను రైతులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యానవన సహాయకులు పి నాగరాజు, సిహెచ్ రవీంద్ర, పి శ్రీకాంత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రాపూరులో హైందవ శంఖారావం సన్నాహక సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: సింహపురి పాఠశాలలో జరిగిన హైందవ శంఖారావం సన్నాహక సమావేశంలో విజయవాడలో జనవరి 5న నిర్వహించనున్న హైందవ శంఖారావం బహిరంగ సమావేశాని కి అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయా బాధ్యతలు నిర్వహిస్తున్న నేతలు విజ్ఞప్తి చేశారు. రావూరు సింహపురి పబ్లిక్ హైస్కూల్లో రావూరు సైజాపురం కలువాయి రెవిన్యూ మండలాల హిందూ ప్రతినిధులతో శంఖారావం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శంఖారావం కన్వీనర్గా శివకుమార్ కో కన్వీనర్గా మల్లికార్జున రమణయ్యలు కోశాధికారిగా రాఘవరెడ్డి రవాణా ప్రతినిధిగా గణపతి మీడియా వ్యవహార కర్తగా రవిని సభ్యులుగా రత్నం, కదిరి పెంచల య్య, ప్రసన్న కుమార్, ప్రదీప్ రెడ్డి, విష్ణు, గోపి -వ్యవహరిస్తున్నట్లు నిర్ణయించారు. బాధ్యతలు స్వీకరించిన వారు విజయవాడ బహిరంగ సభను విజయవంతంచేసేందుకు కృషిచేయాలనికోరారు.ఈసందర్భంగా కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్క రించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్జిల్లా ధర్మ ప్రచారక్ భాస్కర్,వెంకటగిరి అసెంబ్లీ కన్వీనర్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు ఆర్ఎస్ఎస్ విభాగ్ సద్భావ ప్రముఖ్ వి ఎస్ సా వర్కర్ ఆయా గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా ఏకాదశి పూజలు..భక్తిశ్రద్దలతో భక్తులు

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు విష్ణు దేవాలయంలో కార్తీకమాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమాన్ చార్యులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకశవ స్వామి వాళ్లకు వేకువజామున సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం సమయంలో మంగళ హారతులు పూజలను సాంప్రదాయ బద్దంగా వేదమంత్రాలతో నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు గంధర్ల కిష్టయ్య అన్నపూర్ణమ్మ వారి కుమారుడు శ్రీనివాసులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంకు పెనుగొండ సుధాకర్, చల్లా శ్రీధర్, పొట్టి సుబ్బారావు,కలికి వినీల్, కాంద్ర భాను, మొలకలు హరనాథ్ రెడ్డి కార్యనిర్వహకులుగా వ్యవహరించారు.

తేలికపాటి వర్షాలకు దెబ్బతిన్న కల్వర్ట్

నెల్లూరు కసుమూరు. కురుచర్ల పాడు అక్కంపేట రాకపోకలబంద్

విశాలాంధ్ర-మనుబోలు:మనుబోలు అక్కంపేట కురిచర్లపాడు మధ్యలో కల్వర్ట్ కుంగింది.ఫలితంగా అక్కంపేట, కురిచర్లలపాడు కసుమూరు మీదుగా నెల్లూరు రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం తెల్లవారుజాము నుండి తేలిక పాటి వర్షాలు ప్రారంభమయ్యాయి. ఇక్కడ పొట్టేలు కాలవ వంతెనకు ముందు పొలాల వద్ద ఉన్న కల్వర్టర్ మంగళవారం మధ్యాహ్నం కుంగిపోయింది. రాకపోకలకు విఘాతం ఏర్పడింది. అక్కంపేట నుండి కురిచర్లపాడు కసుమూరు వెంకటాచలం నుండి నెల్లూరుకు ఈ మార్గం చాలాదగ్గరగా సౌకర్యంగా ఉంది. ఈ కల్వర్టు కాస్త దెబ్బ తినడంతో ఇటువైపు మార్గంలో రాకపోకలుకు తీవ్ర ఇబ్బందిగా మారింది.యుద్ధ ప్రాతిపదికన ఈ కల్వర్టర్ పక్కన డైవర్షన్ ఏర్పాటు చేయకపోతే రాకపోకలకు రైతులకు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. వెంటనే అధికారులు ఇక్కడ రహదారిని పరిశీలించి రాకపోకల పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మనుబోలు మండలంలో నీటిపారుదల కాలువలు కళకళ

విశాలాంధ్ర -మనుబోలు: మనబోలు మండలంలోని వెంకన్నపాలెం, పిడూరు పాలెం, కోలనకుదురు, గ్రామాల్లో పారుదల కాలువలు కళకళలాడడంతో రైతుల ఆనందం వ్యక్తం చేశారు.ఐదేళ్లుగా పట్టించుకున్న నాథులు లేకపోవడంతో రూపు కోల్పోయిన కాలువలు టీడీపీ కూటమి ప్రభుత్వంలో శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడంతో పూర్వవైభవం దిశగా ప్రతి కాలువ రైతుల భాగస్వామ్యంతో జరుగుతున్న పనులతో వెంకన్నపాళెం, పిడూరు పాళెం, కొలనకుదురు సప్లయ్ ఛానల్స్కు కొత్తరూపుమ్మురంగా జరుగుతున్న కాలువల పూడికతీత పనులతో సాగునీటితో పాటు పులకనీటి పారుదలకు కూడా ఇబ్బందులు తప్పాయనే ఆనందంలో అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు.

ఇళ్లమధ్యనమద్యంషాపువద్దు- జాయింట్ యాక్షన్ కమిటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలోని వాకర్స్ రోడ్డు పరమేశ్వరి నగర్ ప్రాంతంలో ఇళ్ల మధ్యన ఏర్పాటు చేసినటువంటి 30 నెంబర్ మద్యం షాపును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారత రాజ్యాంగ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మహిళలు మాట్లాడుతూ మద్యం షాపు ఏర్పాటుచేసిన చుట్టూ పక్కల నివాసం ఉండే ప్రాంతము అదే విధంగా ఆ షాపు ఏర్పాటు చేసిన దగ్గర నిత్యం మహిళా విద్యార్థులు కాలేజీలకు స్కూళ్లకు వెళ్లేందుకు అక్కడే నిలబడి బస్సులు ఎక్కువగా దిగుట అదేవిధంగా ఆ మద్యం షాప్కు దగ్గరలోనే చిన్న పిల్లల పాఠశాల మసీదు వంటివి ఉన్నాయని ఆ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయటం వలన స్థానికులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు వాస్తవానికి ఆ ప్రాంతంలో ఎవ్వరు మద్యం సేవించేవారు లేరు అయితే ఇతర ప్రాంతాల నుంచి అక్కడికి వచ్చి ఆ ప్రాంతంలోని యువకులతో మద్యం సేవించిన వారు అనవసరముగా కొడవలకు దిగడం వంటివి జరుగుతున్నాయని దీనిపైన జిల్లా అధికారులు తక్షణం చర్యలు తీసుకొని ఆ మద్యం షాపును తొలగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి భారత రాజ్యాంగ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఇలియాస్, కార్యదర్శి నవీద్ అహ్మద్, సిపిఐ నాయకులు సిరాజ్, అజీజ్, లతోపాటు మహిళా మహిళలు హబీబా, సోనో, కాజల్, ఆయేషా షఫియా తదితరులతోపాటు అత్యధిక సంఖ్యలో స్థానికమహిళలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

పంచాయతీ కార్యదర్శులకు ఇంచార్జ్ బాధ్యతలు-ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని గ్రామపం చాయతీ కార్య దర్శులకు అదనపు బాధ్యతలుగా ఇంచార్జీ బాధ్యతలు ఇవ్వడం జరి గిందని రాపూరు మండలాభివృద్ధి అధికారిణి భవాని తెలియ జెసారు. 2024 సంవత్సరం సాధారణ బదిలీలపై వెళ్లినందున పరిపాలన సౌలభ్యం కొరకు పంచాయతీ కార్యద ర్శులు లెని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అదనపు బాధ్యత ఇంచార్జ్ బాధ్యతలతో నియమించిన రాపూరు బిట్1 - పి. ధనలక్ష్మి, జోరేపల్లి - జె. పావని,సంక్రాంతిపల్లి -ఐ. రమేష్,గుండవోలు, తూమాయి - బి.ప్రభాకర్,బొజ్జనపల్లియ.ఆనాల్పా,ఆకలివలస -డి.సుకన్య,గోను పల్లి-డి.మాధవి,తెగచర్ల,- ఏ.అశోక్లకు ఇంచార్జీ బాధ్యతలు స్వీకరించారు.

వరినారుమడులలో యాజమాన్య పద్ధతులు:వనమా రవికుమార్

విశాలాంధ్ర- వరికుంటపాడు :మండలంలోని జడదేవి, గువ్వాడి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా జడదేవి గ్రామంలోని వరి సాగుకు సన్నద్ధమైన రైతుల పొలాలను పరిశీలించి నారుమడుల యాజ మాన్యంలో తీసుకోవలసిన మెలకువలను వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఆరోగ్యవంతమైన నారు కొరకు కిలో వరి విత్త నానికి రెండు గ్రాముల కార్బండజిమ్ తో విత్తనశుద్ధి చేసుకోవాలి అని తెలిపారు. ఐదు సెంట్ల నారుమడిలో 200 కిలోల బాగా చివికిన పేడ ఎరువుతో పాటు 4.5 కిలోల యూరియా, 6.5 కిలోల సింగిల్ సూపర్ పాస్పేట్, 1.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలని తెలిపారు. వరిలో ఆశించే ఉల్లికోడు నివారణకు 20 రోజుల నారుమడిలో 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలు చల్లుకోవాలని తెలిపారు. అలాగే నారుమడిలో కలుపు నివారణకు 15 రోజుల సమయంలో బిస్పైరి బాక్ సోడియం 0.5 మిల్లి లీటరు మందును ఒక లీటరు నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ కుమార్, ఆదిత్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రేబాలలో హెచ్ఐవిపై అవగాహన

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాళెం మండలం రేబాల గ్రామంలో చైల్డ్ పంఢ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం సహకారంతో హెచ్.ఐ.వి.పై అవగాహన కల్పించారు. ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, లింకు వర్కర్లకు హెచ్.ఐ.వి పై వైద్యులు అవగాన కల్పించారు బాదితులకు ఉచితంగా పరిక్షలు నిర్వహించడంతో పాటు వివరాలు గోప్యంగా ఉంచి మందులు అందజేస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమానికి యం.ల్.హెచ్.పి, ఆశా కార్యకర్తలు, చైల్డ్ పంఢ్ ఇండియా లింక్ వర్కర్ జె.ఐతాంబ పాల్గొన్నారు.